18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 28 నవంబరు 2024 | పేజీలు 8

## కేంద్రమంత్రి గడ్కరిని కలసిన ఎంపి మగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో రోడ్డు, రవాణా, రహదారుల శాఖా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలను, అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కంభం - పాపినేనిపల్లి రోడ్డు, మార్కాపురం- తర్లుపాడు రోడ్డు, యర్రగొండపాలెం - దుర్గి రోడ్డు, ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు, ఎస్‌కె రోడ్డు- భైరవకోన రోడ్డు, కనిగిరి- గుడిపాడు రోడ్డు, కురిచేడు- దొనకొండ రోడ్డు , నాయుడుపాలెం- ఒంగోలు, నంద్యాల రోడ్డు, కారుమంచి- ఈతముక్కల- మోటుమాల రోడ్డులో బుకింగ్ హామ్ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు, త్రోవగుంట- చదలవాడ బైపాస్ రోడ్డు లో విద్యుత్ దీపాల ఏర్పాటు, శానికవరం గ్రామం, దోర్నాల- కుంట నేషనల్ హైవే నుండి సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని వినతి ద్వారా వివరించారు. కేంద్ర మంత్రి గడ్కరీ మాగుంట విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు.

# సభ్యత్వ నమోదులో కనిగిరికి ఏడో స్థానం

### నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు సీఎం అభినందనలు - గ్రామస్థాయిలో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

సూర్యప్రతినిధి, ఒంగోలు

అన్ని విధాలా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడినపెడుతూనే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని, మాటకు కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నామని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి పార్టీ నాయకులతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొన్నటి ఎన్నికల్లో పని చేశారని పేర్కొన్నారు. గత అరాచక పాలనలో మన కార్యకర్తలు ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా భయపడకుండా పోరాటం చేయడం

| Sl. No | Zone | Parliament | Constituency | Total Voters | Total Member ship | Against voter % |
|---|---|---|---|---|---|---|
| 1 | Zone 4 | Rajampet | RAJAMPET | 2,41,334 | 93,697 | 38.82% |
| 2 | Zone 4 | Chittoor | KUPPAM | 2,25,783 | 82,492 | 36.54% |
| 3 | Zone 5 | Anantapur | KALYANDURG | 2,30,694 | 77,764 | 33.71% |
| 4 | Zone 2 | Narsapuram | PALACOLE | 1,95,122 | 72,726 | 37.27% |
| 5 | Zone 4 | Nellore | ATMAKUR | 2,15,401 | 66,339 | 30.80% |
| 6 | Zone 3 | Guntur | MANGALAGIRI | 2,92,464 | 65,778 | 22.49% |
| 7 | Zone 4 | Ongole | KANIGIRI | 2,40,079 | 60,101 | 25.03% |
| 8 | Zone 4 | Rajampet | KODUR | 2,04,465 | 54,138 | 26.48% |
| 9 | Zone 3 | Narasaraopet | VINUKONDA | 2,64,691 | 50,567 | 19.10% |
| 10 | Zone 4 | Nellore | KAVALI | 2,38,540 | 49,018 | 20.55% |

వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం సాధించిందన్నారు. ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతోనే గెలుపొందిన విషయాన్ని గురు&ఉత చేశారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయని, వీటిల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. గత నెల 26న ప్రారంభించిన పార్టీ సభ్యత్వ నమోదులో ఇప్పటివరకు 52.45 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకోవడం ఒక చరిత్ర అన్నారు. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్10లో ఉన్నాయని చెప్పారు. అక్కడి నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని సీఎం అభినందించారు. సభ్యత్వ నమోదులో మొదటి పది స్థానాల్లో ఏడో స్థానంగా కనిగిరి నిలించిందని, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని అభినందించారు.





## అప్యాయ పలకరింపు

### ఢిల్లీలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలసిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వంగా కలిశారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కలిసి ఇద్దరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పలు విషయాలు మాట్లాడుకున్నారు.



## సీఎం చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 1,431 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశాలు జరపాలన్నారు. అతిథులంతా ఒకేచోట లేకుండా ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, 23 తరగతి గదులలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో చదువుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలలో వసతి పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు. పట్టణంలో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా ఆహ్వానం పంపాలన్నారు. ఆహ్వానించే ప్రక్రియలో సచివాలయాల సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశామని, కమిటీకి కోఆర్డినేటర్‌గా రేపల్లె ఆర్డీఓ వ్యవహరిస్తారన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్‌పై సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తాగునీటి

మిగతా 3లో

## గుంటూరు కోర్టుకు విజయపాల్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిఐడి విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్. విజయ్ పాల్‌ను గుంటూరు కోర్టుకు తరలించారు. ఏపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును గత వైసిపి హాయంలో కస్టడి సమయంలో చిత్రహింసలకు గురి చేశారని ఆరోపణల నేపథ్యంలో విచారణ నిమిత్తం జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేశారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ సారథ్యంలో విచారణ కొనసాగింది. మంగళవారం రాత్రి 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అరెస్ట్ చేశారు. అనంతరం బుధవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ నేతృత్వంలో ఒక సిఐ, సిబ్బందితో పటిష్ట ఎస్కార్ట్ నడుమ గుంటూరు కోర్టుకు తరలించారు.

   

## ఉల్లాసంగా... ఉత్సాహంగా

బుధవారం మధ్యాహ్నం కొత్తపట్నం పట్టణంలోని నల్లూరి గార్డెన్స్‌లో దామచర్ల నాగసత్యలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. వన భోజన మహోత్సవానికి ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళల ఆట పాటలతో ఆ పరిసర ప్రాంతమంతా సందడిగా మారింది.

## ఇంటీరియల్ వర్క్స్ ప్రారంభోత్సవంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని, కొమరోలు బస్టాండ్ సమీపంలో నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం షాప్, ఇంటీరియల్ వర్క్స్ షాపును గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్ర మంలో పాల్గొని, వ్యాపారం అభివృద్ధి చెంది లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సద్దిలో పాల్గొనడం చాలా సంతోషం: తాతా ఏడుకొండలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: శివ స్వాముల పీఠము వద్ద పూజ నిర్వహించి స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని తాత ఏడుకొండలు అన్నా రు. మండలంలోని గూడవల్లి గ్రామం శివ కేశవాల యంలో మాతృశ్రీ సూరమ్మ తల్లి ఆశీస్సులతో తెలుగు దేశం మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట శివ ఆధ్వర్య ంలో మాల ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తాత ఏడుకొండలు, పూషడపు కుమారస్వామి, కేసాని రా మకృష్ణ, మతి శ్రీనివాసరావు లు స్వామివారి పూజ కార్యక్ర మం నిర్వహించి స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు.

## వైభవంగా ప్రజాపతి కుమార్తె వివాహం



పామూరు, మేజర్‌న్యూస్ : టిడిపి యువ నాయకులు శ్రీ కుమ్మర శాలివాహన సంగం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి కుమార్తె వివాహ వేడుకలు అం గరంగ వైభవంగా జరిగాయి. పామూరు మండల ంలోని బొట్లగూడూరు పంచాయతీలోని కమ్మవారిపాలెం గ్రామ ంలో వివాహ వేడుకలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి నేతలు గుర్రం రమణయ్య, దు ద్దుకూరు వెంకటేశ్వర్లు, చిన్న దత్తాత్రేయ, ఇర్లకోన య్య తదితరులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునికి సన్మానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విజయనగరం లో జరిగిన ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ ఫోరం రాష్ట్రస్థాయి వేడుకలలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల వెల్లటూరులో పనిచేయుచున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ రఘువర్మ, మరియు మాన్యం పార్వతీపురం జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి కేపీ నాయుడు చేతులు మీదగా సత్కరించడం జరిగిందని రాష్ట్ర స్టేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా నది వరదల సమయంలో వరద ప్రాంత విద్యార్థుల కోసం చేసిన సేవలు గుర్తిం పుగా,సోషల్ ఫోరం ఏర్పాటు చేయడంలో(గుర్రం మురళీ మోహన్)కీలక పాత్ర వహించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చేసిన సేవలకు గుర్తింపుగా సత్కరించడం జరిగిందని తెలిపారు.

# పూల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం



అద్దంకి, మేజర్‌న్యూస్: దేనువకొండ, గోపాలపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది. పూల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. దేనువకొండ, గోపాలపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ బంతి, చామంతి, రోజా, మల్లె, సంపంగి పూల సాగుకు ఎకరాకు 6400 రూపాయలు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలలో మల్చింగ్ పేపర్ వేసుకొనేందుకు హెక్టారు కు 16 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు 90 శాతం రాయితీ పై బిందు సేద్య పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లా డుతూ రబీ లో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు మొదలైందని రబీ లో సాగు చేసిన పంటలు రైతులు నమోదు చేసుకో వాలని సూచించారు. కార్యక్రమం లో నాగినేని రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేశ్, అన్నాబతిన అజయ్ బాబు, యర్రా నరసింహారావు, మార్కెట్ కమిటీ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటైజర్ కార్మికులకు వాచ్మెన్ డ్యూటీ సర్టిఫికెట్లు జాయినింగ్ ఆర్డర్ కాపీలు ఇవ్వాలని ఈరోజు గిద్దలూరు ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల కళాశాల శానిటైజర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో దాదాపు 75 మంది వివిధ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ శానిటైజర్ కార్మికులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాచ్మెన్లు పనిచేస్తున్నా జాయినింగ్ ఆర్డర్ కాపీలు గానీ డ్యూటీ సర్టిఫికెట్లు గానీ లేవని వీరందరికీ జాయినింగ్ ఆర్డర్ కాపీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.కె షాబీర మల్లీశ్వరి వై రాధా జహీరా తహరున్ జి చంద్రపాల్ సీఐటీయూ నాయకులు జి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం



రేపల్లే, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శ్రీ ఏ.బి.ఆర్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవి చంద్ర కుమార్ కోరారు. బుధవారం స్థానిక ఏ.బి.ఆర్.కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ కు మందు లేదని కేవలం నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. సమాజంలో విద్య లేని వారికి వారిలో చైతన్య నింపడానికి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని కోరారు దురదృష్ట వశాత్తు ఎవరికైనా సోకిన అలాంటి వారికి కావలసిన మందులపై అవగాహన కల్పించాలని అంతేగాని సమాజంలో చిన్న చూపు చూడకూ డదని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. దాసు, బి. కోటేశ్వరరావు, డాక్టర్ వి.వి. రవీంద్ర, కే . బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోయిన అక్విడెక్ట్‌ను పునరుద్ధరించాలని వినతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత ఆదివారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు లాకుల నుండి భట్టిప్రోలు వైపుకు వస్తున్న వెల్లటూరు ఛానల్ కు మరియు భట్టిప్రోలు మెయిన్ డ్రెయిన్ మీద వున్న అక్విడక్ట్ కూలిపోయిన విషయం పాఠకులకు తెలిసినవిషయమే.ఈ మేరకు బుధవారం రైతు సంఘం నాయకులు,కౌలు రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ కంకి దశలో ఉన్న వరి పైరుకు ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నీరు అందకపోతే అధిక శాతం పంట నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఈ కాల్వ క్రింద దిగువన ఉన్న నాలుగు మండలాల్లో సుమారు 31వేల యకరాల్లో వరి పైరు సాగు చేస్తున్నారన్నారు. తక్షణమే నీటి సరఫరాకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకపోతే రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా రెండవ పంటగా సాగు చేసే జొన్న,మొక్కజొన్న, మినుము,పెసర పంటలకు కూడా నీరు అందక పోతే కౌలు రైతులు నష్టాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య,కౌలు రైతు సంఘం నాయకులు కూడేటి సురేష్,సిపిఎం మండల కార్యదర్శి జి సుధాకర్, మురుగుడు సత్యనారాయణ,దీపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు బహుకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల బహుక రణ కార్యక్రమం బుధవారం జరిగింది. అళహరి వెంకటసు బ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, రోటరీ సభ్యులు హరిప్రసాద్ సౌజన్యంతో గాజులపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అవసరమైన స్టీల్ వాటర్ క్యాను, కుర్చీలు, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ అందజేసినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశి క్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. తమ పాఠశాలకు సహాయం చేసినందుకు ప్రధానోపాధ్యాయురాలు కర్నాటి నాగమణి, ఉపాధ్యా యులు దామా సుబ్బారావు, సుధారాణి మరియు రోటరీ సభ్యులు కలసి దాత హరిప్రసాద్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధా కరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీని వాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్ని మురళీ కృష్ణ, అళహరి హరిప్రసాద్, చిన్ని కామేశ్వరరావు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టారీత్యా నేరం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు సట్టరీత్యా నేరమని ఎంపీ డీవో నర్రా నాగలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివా హం ఒక సాంఘిక దురాచారం మరియు నేరమన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ట పోలేరమ్మ, గ్రామంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యా యులు, పోలీస్ సిబ్బంది, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన అద్దేపల్లి మహిళ సామ్రాజ్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మరణాన ంతరం అవయవాలు దానం చేయాలన్న ఆలోచనను ఆచరణలో చూపిన శనగ పల్లి సామ్రాజ్యం చిరస్మరణ యు లని విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం అద్దెపల్లి గ్రామానికి చెందిన శనగపల్లి భాస్కరరావు సతీమణి సామ్రాజ్యం బుధవారం మరణించడం జరిగింది. ఆమె మరణానంతరం తన కళ్ళు మరొకరికి వెలుగును ఇవ్వాలని ఆకాంక్షతో గుంటూరులోని శంకర కంటి ఆసుపత్రికి దానం చేయటానికి అంగీకారం తెలపడం జరిగింది. ఈ మేరకు ఆమె మరణం అనంతరం ఆమె కుమారుడు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ కుమార్ గుప్త సమాచారం మేరకు వైద్యశాల సిబ్బంది విచ్చేసి శస్త్ర చికిత్స చేసి నేత్రాలను సేకరించి వైద్యశాలకు తరలించడం జరిగింది. మరణానంతరం కూడా మరో వ్యక్తి శ్రేయస్సును ఆకాంక్షించిన సామ్రాజ్యం త్యాగనిరతిని పలువురు కొనియాడారు.

## రైతుల సేవలో ఏరిస్ సంస్థ




కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ అగ్రగా మి సంస్థ అగ్రో లిమిటెడ్ వారు దిగ్విజ యంగా 55 వసంతాలు పూర్తి చేసుకుని 56వ సంవత్సరంలో అడుగు పెడుతు న్న సందర్భంగా బుధవారం కొల్లూరు మండలం పరిధిలోని పెసరలంక గ్రామంలో రైతు అవగాహన సదస్సు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఏరిస్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ వ్యవసాయరంగంపై అవగాహన అవసరం ఉందన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

వేమూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వాతావరణ సూచనలు దృష్ట్యా ఈనెల 29, 30వ తేదీలలో తుఫాను కారణంగా వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలియజేసినందున మండలంలోని రైతులు వరి కోతలు కోయవద్దని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటనలో రైతులకు సూచనలు అందించారు.వాతావరణ పరిస్థితి దృష్ట్యా వరి కోతలు నిలిపివేయాలని,అదేవిధంగా యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టు రవి మృతి బాధాకరం

### సామ్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకోటయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్: సీనియర్ జర్నలిస్టు సి హెచ్ రవికుమార్ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని సామ్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పి బాలకోటయ్య తెలిపారు. బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందటం ఎంతో బాధాకరమని అన్నారు. సుమారు 20 సంవత్సరాల పైగా పత్రిక రంగంలో పనిచేస్తూ పత్రికా రంగం ద్వారా సమాజానికి సేవలు అందించిన రవి అకాల మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అలాగే రవికుమార్ మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కె జే ఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్ తెలిపారు. వలేటివారిపాలెం గ్రామంలో బుధవారం రవికుమార్ నివాసానికి కే జే ఏ గౌరవ అధ్యక్షులు గౌడ పేరు రాము, అధ్యక్షులు ఆనందమోహన్, ప్రధాన కార్యదర్శి ద్రోణా దుల చైతన్య, ఉపాధ్యక్షులు బొజ్జా చంద్రమోహన్, నాయకులు బూసి సురేష్ బాబు, మరిపూడి అంజయ్య లు వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విలేకరి రవికుమార్ మరణం బాధాకరం అతని కుటుంబానికి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఏరియా కోఆర్డినేటర్: దానం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం మండలంలో బుధవారం విఓఏ ల శిక్షణ కార్యక్రమాన్ని ఏరియా కోఆర్డినేటర్ డి. దానం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ సిఐఎఫ్, వి.ఆర్.యఫ్, స్త్రీనిధి, ఉన్నతి, హెచ్.డి.ఐ యఫ్ రికవరీ లు డిమాండ్ ప్రకారం చెల్లించాలని, ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ప్రకారం ఇప్పించాలని బ్యాంక్ లింకేజీ కొత్త రుణాలు అవసరాల మేరకు ఇప్పించి అసెట్స్ గ్రౌండింగ్ చేయాలని తెలియ జేసినారు, అనంతరం హెచ్డీ ఎపియం అదిశేష్ మాట్లాడుతూ ఈ నెల జరిగే జండర్ కార్యక్రమాలు ప్రతి విఓ లో నిర్వహించి ఆన్లైన్ లో ఎంటర్ చేయాలని తెలియజేసినారు ఐబి ట్రైనర్ విజయలక్ష్మి లోకోస్ లో సంఘాలు విఓ ల ప్రొఫైల్ ఎంటర్ చేసేవిదానం మొబైల్ బుక్కీపింగ్ సంఘాల గ్రేడింగ్ వచ్చే విధానం శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎపియం శ్రీనివాసరావు, యల్ సి వెంకిరెడ్డి, స్త్రీనిది మేనేజర్ వీరారెడ్డి సిసి లు అకౌంటెంట్ ఐదు మండలాల విఓఏ లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కార్యకర్త తండ్రి మృతి

వెలిగండ్ల మేజర్‌న్యూస్:మండలంలో మోటుపల్లి గ్రామానికి చెందిన జుట్టుకే ప్రేమ్ కుమార్ తండ్రి జుట్టుకే దేవ సహాయం అకాల మరణం చెందటంతో ఆయన సంత్యక్రియ కార్యక్రమాలకు మండల ఉపాధ్యక్షులు పల్లె పోగు మోహన్ మాదిగ వీరే ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గ కో-ఇన్చార్జ్ జెపి రాజు మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిత్యం జాతి పట్ల ప్రవీణ్‌కుమార్ శ్రమిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని మోటిపల్లి గ్రామం తరపున ముందుకు సాగిస్తున్నందుకు ఆయన తండ్రి అయినా జుటికే దేవదానం మాదిగ అంత్యక్రియలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వెలిగండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె పోగు యోహాన్ మాదిగ మనోహర్ మాదిగ ఏసేపు మాదిగ మొదలైన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అంత్యక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కంప్యూటర్ శిక్షణ పై విద్యార్థులకు అవగాహన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌ను బుధవారం ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో ఐటి,ఐటీఈ ఎస్ కంప్యూ టర్ శిక్షణపై విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా సందర్శిం చారు. పాఠశాల విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు,మొబైల్ బ్యాంకింగ్, అన్నిరకాల లోన్లు, ఇన్సూరెన్స్,సైబర్ క్రైమ్ నేరాల గురించి బ్యాంక్ మేనేజర్ వినోద్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా హెచ్‌ఎమ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇండస్ట్రియల్ విజిట్ అనేది స్వీయ అనుభవం అని,బ్యాంక్ సేవల గురించి తెలియజేసిన మేనేజర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం ను ఒకేషనల్ ట్రైనర్ వై.సిహెచ్.మల్లిఖార్జున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



కందుకూరు, మేజర్‌న్యూస్: డిసెంబర్ ఒకటవ తేదీన కందుకూరు లోని విక్కిరాల పేట రోడ్డులో గల బాలాజీ ఫంక్షన్ హాల్లో ఉదయం 10:30 గంటల నుండి జరగబోయే విప్లవ విద్యార్థి సంస్థ పిడిఎస్ యూ అర్ధ శతాబ్దోత్సవ సభను,పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, నెల్లూరు జిల్లా అధ్య క్షుడు ఎం సునీల్, కార్యదర్శిషారుఖ్‌లు కోరారు. సభలకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ బుధవారం నారు కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. శతాబ్ద సభకు పిడిఎస్ యూ 1974 నుండి నేటి వరకు ప్రకాశం,నెల్లూరు జిల్లాలలో ముఖ్యంగా కందుకూరు,కావలి ప్రాంతాలలో జవహర్ భారతి కాలేజీలో కార్యకర్తలగా అభిమానులుగా పనిచేసిన పూర్వ విద్యార్థులందరూ తరలి వస్తున్నారు సుమారు 500 మందికి పైగా పూర్వ విద్యార్థులందరూ రెండు తెలుగు రాష్ట్రాల నుండి తరలి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ జిల్లా నాయకుడు షేక్ అన్వర్ మస్తాన్, నవీన్, కందుకూరు పట్టణ నాయకులు లోకేష్, మహేష్, బన్నీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సీతా నాగులవరం, బుడ్డపల్లి గ్రామాలలో పొలంపిలుస్తుంది

తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోనిసీతానాగులవరం మరియు బుడ్డపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో "పొలంపిలుస్తోంది"కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగుచేసిన పంటలను అన్ని రైతుసేవా కేంద్రంల నందు ఈ పంట నమోదు చేయటం జరుగుతుందనీ, సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట చేయించుకొనవలసిందిగా కోరడమైనదనీ, అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో భాగంగా శనగ, కంది పంట పొలాలను రైతులతో కలిసి సందర్శిం చారు. శనగ పంటలో ఎండు తెగులు గుర్తించి, శనగ పంటలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న, శనగ పంట బెట్టకు వచ్చిన, లేదా భూమిలో ప్యూజేరియం శిలీంద్రం ద్వారా వేరువ్యవస్థ నాశనం అవుతుందని, తద్వారా మొక్కకు నీరు, పోషకాలు అందవని తెలిపారు. తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బొండిజం ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ, దేవేంద్ర గౌడ్ , గ్రామ సహాయక సిబ్బంది శంకర్, బాబు, శివ ప్రియ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నకిలీ గుళిక మందులు వాడి నష్టపోయిన మొక్కజొన్న రైతు



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కలుజువ్వల పాడు గ్రామానికి చెందిన సిరిపురం ఏడుకొండలు అనే రైతు సాగు చేసిన మొక్కజొన్న పంట పై చరవాణి ద్వారా వచ్చిన ఫిర్యాదు పై సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం, మండల వ్యవసాయ అధికారి మార్కాపురం మరియు తర్లుపాడు సంయుక్తంగా క్షేత్ర ప్రదర్శన చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం వారు సంబంధిత షాపులో కూడా తనిఖీ చేశారు, తనిఖీలో భాగంగా కొనుగోలుకు సంబంధించిన ఇన్వాయిసులు, స్టాకు రిజిస్టరు మరియు రైతు బిల్లులు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా అనుమతి పొందిన కంపెనీల పురుగుమందులనే అమ్మవలెనని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డుపై పెను ప్రమాదం తప్పింది చింతల సమీపంలో అతివేగంతో ఎదురుగా వస్తున్న కారును తప్పించ బోయి మరో కారు అదుపు తప్పి లోయలోకి దూసు కెళ్లింది. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో కారులో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. లోయలోకి దూసుకెళ్లిన కారును అటుగా వెళుతున్న అటవీ శాఖకు చెందిన వారు శివ,రూబెన్, వినోద్ లోయలో నుంచి బయటకు తీశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనమనమెల్లూరు ఫీడర్లో కొత్త విసిబి ఏర్పాటు, మరమ్మత్తుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా పలు గ్రామాల్లో నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చెన్నారెడ్డి తెలిపారు. బసవన్నపాలెం, నందిపాడు, ఇనమనమెళ్ళూరు, సీతారాంపురం, దొడ్డవర ప్పాడు, పెద్దకొత్తపల్లి, నేలటూరు, గురవారెడ్డి పాలెం, మారెళ్ళకుంట పాలెం, నర్సాయిపాలెం, మద్దిపాడు, వెల్లంపల్లి, కొలచన కోట, గుండ్లాపల్లి, బూరేపల్లి, నాగన్నపాలెం, రాచవారిపాలెం, గార్లపాడు, ఘడియపూడి, గాజులపాలెం, కీర్తిపాడు, సంతనూతలపాడు మండలంలోని రుద్రవరం గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులో రాణించాలి



మర్రిపూడి, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులో రాణించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ బాబు సూచించారు.బుధవారం గీతాంజలి పాఠశాలలో ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలు, ఉమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కలిగించారు., బాల్యవివాహాలు,రోడ్డు ప్రమాదాలు వంటి పలుఅంశాలపై విద్యార్థులకు వివరించారు విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడవద్దని చదువుతో పాటు ఆటలపై శ్రద్ధ పెంచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జిల్లా ఎస్పీ వ్యవహరించాలన్నారు. హెలీప్యాడ్ నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చీరాల ఆర్డీవోదేనన్నారు. సమావేశ ప్రాంగణం డిపిఓ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అల్పాహారం, భోజనం ఏర్పాటు ప్రక్రియ డిఎస్ఓ కు అప్పగించారు. మున్సిపల్ పాఠశాల లోపల, వెలుపల పారిశు ధ్ధ్యం బాధ్యత చీరాల మున్సిపల్ కమిషనర్ దేనన్నారు. విద్యార్థుల తల్లులతో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి పర్యవేక్షించాలన్నారు.

విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి నిర్వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్స్ కమిటీ కోఆర్డినేటర్ గా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ పర్యవేక్షించాలన్నారు. పర్యావరణ సంరక్షణ కమిటీకి అగ్నిమాపక శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశ వేదిక డ్వామా పిడి, అలంకరించే బాధ్యత ఉద్యానవన శాఖ అధికారిది అని చెప్పారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డేగలకు శుభాకంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా డేగల ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్‌లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## నాగేశ్వరరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామస్తులు జంగిలి నాగేశ్వరరావు పెదకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## కాంగ్రెస్ పార్టీ మీటింగో గిద్దలూరు ఇన్‌ఛార్జి పగడాల



గిద్దలూరు, మేజర్‌న్యూస్:విజయవాడలో నియోజకవర్గ కోఆర్డినేటర్ల మీటింగ్లో గిద్దలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి రఘువీరారెడ్డి సి డబ్ల్యూ సి సభ్యులు మరియు ఎం ఎం పలం రాజు సి డబ్ల్యూ సి సభ్యులు విజయవాడలో కలిసి మాట్లాడడం జరిగినది.

## ఇసుకపల్లి శివాలయంలో లక్ష బిల్వార్చన పూజలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఇసుకపల్లి శివాలయం స్వామి వారి కోవెలలో కార్తిక మాసము సందర్భముగా స్వామి వారికి మహన్యాస, పూర్వక ఏకాదశ, రుద్రాభిషేకం, అన్నాభిషేకం, జరిగినది. తదుపరి లక్ష బిల్వార్చన జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఓ దీవి. వెంకటఅప్పలా చార్యులు పర్యవేక్షణలో అనువంశిక అర్చక స్వాములు కె. పవన్ కుమార్, శర్మ, ఋత్విక్కులు పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలలో అన్నదానం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి బధిరుల పాఠశాల యందు స్వర్గ కడవా వెంకట నరసయ్య (అలం కారం) 24వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వెంకటసుబ్బయ్య మనుమడు రొటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు కడవా రామకృష్ణ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోకూరి రామకృష్ణారెడ్డి, అంబటి వీరారెడ్డి, పరంకుశం శ్రీనివా సమూర్తి, రిటైర్డ్ టీచర్ దొంతు సోమయ్య గారు, దాసరి తీర్థానందం, రిటైర్డ్ టీచర్ దొంతు లక్ష్మిసామ్రాజ్యం,పాఠశాల ఉపాధ్యాయులు, కడవా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు.బుధవారం మండలంలోని జంపని గ్రామంలో రోడ్డుపై ఆరబోసుకున్న వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులనువివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ క్రాఫ్ నమోదు కొందరు రైతులు చేసుకోలేకపోయారని ఈ విధానం వల్ల,రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకోవాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయని మంత్రికి వివరించగా, మంత్రి మనోహర్ సానుకూలంగా స్పందించి రైతులకు దాన్యం అమ్ముకోవడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని,పంటలను ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన గోతాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ,తహసిల్దారు సుశీల,మండల వ్యవసాయ అధికారి సునీత,రైతులు పాల్గొన్నారు.

# మహిళా ఉత్పత్తుల అమ్మకాల కోసం అర్బన్ మార్కెట్



అద్దంకి, మేజర్‌న్యూస్: రెండో రోజు అద్దంకి బస్టాండ్ సమీపంలో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల కోసం ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను పీడీ మెప్మా తేళ్ల. రవికుమార్, యూనియన్ బ్యాంకు రీజినల్ డెప్యూటీ హెడ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ సాంబశివరావు గారు సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలకు బ్యాంకులు రుణపరపతి కోసం ఎన్నో మెరుగైన పథకాలను అమలుచేస్తున్నాయి. ఇటువంటి తరుణంలో మహిళలు ఆర్థికాభివృద్ధివైపు, సుస్థిర జీవనోపాధుల, ఉత్పత్తి రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు. వారు ప్రదర్శించిన ఉత్పత్తులను చూసి సంతోషాన్ని వ్యక్తం చేసి, ఇంకా మెరుగైన, ప్రయోజనకరమైన ఉత్పత్తులు మీ నుండి రావాలని కోరారు.ఇందులో డ్వాక్రా ఉత్పత్తులను 1) కథ 2) వస్త్ర 3) ఆభరణ 4) ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరించి నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం జరిగిందని సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన, టీ ఈ జయకుమార్, సంతోషకుమార్ తెలిపారు. ప్రతి నెలలో రెండు రోజులు నిర్వహించే మెప్మా అర్బన్ మార్కెట్ ను ఒంగోలు నగర ప్రజలు దర్శించాలని, కొనుగోలు చేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల. రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీయుత ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ తేళ్ల . రవి కుమార్ తో పాటు యూనియన్ బ్యాంక్ అధికారులు శ్రీనివాసరావు, సాంబశివరావు, జయ కుమార్, సంతోష్ కుమార్, సిటీ మిషన్ మేనేజర్ శ్రీమతి కల్పన, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లు, డ్వాక్రా ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# రూ.1.47 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన జుజ్జవరపు సుధీర్ బాబు,పెదపులివర్రు గ్రామానికి చెందిన నీలా కృపావతి, మరియు పల్లెకోన గ్రామానికి చెందిన పరిశ మౌనిక,ఓలేరు గ్రామానికి చెందిన వడ్లమూడి నాగమణి అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చే ఇంచుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో జుజ్జవరపు సుధీర్ కు రూ 53,500లు నీలా కృపావతి కి రూ 43,914లు పరిశ మౌనిక కు 30,000లు, వడ్లమూడి నాగమణి కి రూ 20,000లు మొత్తం రూ 1,47,414లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు చెక్కుల రూపం లోకుటుంబ సభ్యులకు అందజేశారు.

# ఎంఎస్‌ఎంఈ నిక్షిప్తంపై కలెక్టర్ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఎంఎస్ఎంఇ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) నిర్వహణ సర్వేపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా మండల స్థాయి అధికారులకు వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు.పరిశ్రమలను గుర్తించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యాధునికమైన సర్వే సపోర్ట్ యాప్ లో ఎం ఎస్ ఎం ఈ లను నిక్షిప్తం చేయాలన్నారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ లను సైతం క్యాటగిరి-1, క్యాటగిరి-2, క్యాటగిరి-3 కింద నిర్ధారించాలన్నారు. చిన్న పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులు ఉండే వ్యాపారా లను సైతం ఇందులో చేర్చాలన్నారు. సర్వే కి సంబంధి ంచిన వివరాలపై అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం ఏ జయలక్ష్మి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, జోనల్ మేనేజర్ కె మంగాదేవి, పరిశ్రమల శాఖ ఏడి ఏ సుమధుర వాణి, ఐపీఓ వి సురేంద్ర, అనుబంధ శాఖల జిల్లా అధికారు లు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా జన్మదిన వేడుకలు



పొదిలి, మేజరన్యూస్: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మార్కాపురం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అయన జన్మదిన వేడు కలు సందర్భంగా రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు.కళాశాల విద్యార్థులు, అభిమా నులు పాల్గొని రక్త దానం చేసారు.కళాశాల అధ్యాపకులు వెన్నా హనుమారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు.

## రాష్ట్ర మంత్రులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతిలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మరియు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గార్లతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మరియు టీడీపీ ఎమ్మెల్యేలు.

## జగన్మోహనరెడ్డిని కలిసిన ఎంపీపీ దుగ్గిరెడ్డి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డిని మండలపరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తాడేపల్లి కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్‌తో జగన్ ను కలిసిన దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ రాజకీయాలు ప్రస్తుత పరిస్థితులు వివరించి నియోజకవర్గంలో వైసిపి క్యాడర్ బలంగా ఉన్నట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యకర్తలకు భరోసా కల్పించాలని జగన్మోహనరెడ్డిని దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి కోరారు.

## అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా బుధవారం బాధ్యతలు చేపట్టిన చిలకలపూడి పాపారావుకు మాజీ రాజ్యసభ సభ్యులు టిడిపి నాయకులు మోపిదేవి వెంకటరమణ రావు,రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు ,కోపనాతి రాజశేఖర్, మైనేని వెంకటేశ్వర రావు(పసి) తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ కటారి రాజు వర్ధంతి



పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీపీ దివంగత డాక్టర్ కటారి రాజు ఆరో వర్ధంతి వేడుక కుమారుడు భరత్ చంద్ర ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.పొదిలి రాజు హాస్పిటల్ వీధిలో జరిగిన వర్ధంతి సందర్భంగా రాజు చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా ఆర్.ఎం.పి మరియు పిఎంపి సంఘం ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస నివాళులర్పించారు.అనంతరం కటారి రాజు వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.పొదిలి ప్రాంత ప్రజలకు డాక్టర్ కటారి రాజు చేసిన సేవలు మరువలేనివి అని డాక్టర్ ఇమాంస కొనియాడారు.కార్యక్రమంలో కటారిచిన్న రాజు, కటారి సుబ్బారావు, కటారి విజయ్,మస్తాన్, సందాని భాష, నాసర్ వలి, సూర్య ల్యాబ్ నరసింహారావు కటారి రాజా అభిమానులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బిపిసిఎల్ ఏర్పాటుతో కందుకూరుకు మహర్దశ



**బిపిసిఎల్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే ఇంటూరి**

**కందుకూరు నార్త్ బైపాస్, హార్టీకల్చర్‌కాలేజ్, రాళ్లపాడు కాలువ పొడిగింపు సమస్యలు సిఎం దృష్టికి**

**సిఎం చంద్రబాబును కలసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కర్మాగారాన్ని రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా ఏర్పాటు చేయడం వలనకందుకూరు నియోజవకర్గంలోని యువతకు ఉపాధి, కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి దోహదపడుతుందని కావున బిపిసిఎల్ ఏర్పాటుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుని ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలోని పలు సమస్యలు తెలిపారు. కందుకూరు పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటం వలన నార్త్ బైపాస్ ఏర్పాటు చేయాలని కోరారు. కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ సమస్య దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉందని దీనిని ఏర్పాటు చేయటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి అన్నారు. రామతీర్థం జలాలను రూరల్ మండలం ప్రజలకు నీటి సరఫరా చేయటం వంటి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అలాగే రామాయపట్నం పోర్ట్ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కృషి చేయాలని ముఖ్యమంత్రి వరులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఏర్పాటు చేయనున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్)ను ఏర్పాటు చేయటం వల్ల యువతకు ఉపాధితో పాటు, పారిశ్రామిక ప్రాంతంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని కావున బిపిసిఎల్ ఏర్పాటును పరిశీలించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.

## కందుల ఓబుల్ రెడ్డి విగ్రహ ఏర్పాటుపై మంత్రి లోకేష్‌ను కలిసిన డాక్టర్ గౌతమ్‌రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: కందుల ఓబులరెడ్డి విగ్రహ విష్కరణ కార్యక్రమం గురించి సీఎం క్యాంపు ఆఫీసు నందు టీడీపీ యువనాయ కులు , మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ కందుల గౌతమ్ నాగి రెడ్డి. కందుల ఓబుల రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నందు కందుల ఓబుల రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటుచేశామని, విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమ ముహూర్తం గురించి చర్చించామని డాక్టర్ కందుల గౌతమ్ నాగి రెడ్డి తెలియజేసారు. గౌతమ్ రెడ్డి వెంట శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఉన్నారని తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం వేడుకలు




జరుగుమల్లి మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా హింస నిర్మూల దినోత్సవం వేడుకలు జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్ విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలను వ్యతిరేకంగా తొలుత ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు బాలికలను చదివించాలి తప్ప చిన్నతనంలోనే వివాహం చేయటం చట్టాన్ని నేరమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు కావున కిషోర్ బాలికలు యుక్త వయసులో శరీరంలో వచ్చే మార్పుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు ప్రధానంగా మహిళలు పట్ల జరుగుతున్న అగ్రితాలు గురించి ఈ సందర్భంగా తెలిపారు జరుగుమల్లి ఇన్చార్జ్ ఎస్సై షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తప్ప వేరే చెడు వ్యసనాలకు బాలికలు పట్ల అసంబంగా ప్రవర్తించడం ఈవిటీజింగ్ చేయడం అలా చేయటం వల్ల ఒకసారి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ మొదలైతే జీవితం నాశనం అవుతుందని అలా చేసుకోకుండా విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధచూపాలన్నారు తల్లిదండ్రుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా పేరు ప్రతిష్ఠలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి నాగేంద్ర వదన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని బాధ్యతతో మెలగాలి : ఎంఈఓ




జరుగుమల్లి మేజర్‌న్యూస్: విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని బాధ్యతతో మెలగాలని మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర వదన్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధి లోని చిలుకూరు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో మాదిరి ఎలక్షన్ నిర్వహించారు. ఇందులో కేవలం విద్యార్థులే అభ్యర్థులు గా పోలింగ్ సిబ్బంది తర్వాత ప్రతి తరగతి విద్యార్థులు బ్యాలెట్‌ల మీద ఓటు వేయడం తిరిగి వాటిని లెక్కించి అభ్యర్థుల విజయాన్ని ఫలితాలు ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సిబ్బంది సహకారంతో మాదిరి ఎన్నికలు జయప్రదంగా చిలకలూరిపేట పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి అనురాధ ఆందోళనలో చేపట్టారు విద్యార్థులకు తమకు వచ్చిన ఈ కొత్త అవకాశాన్ని సదినియోగం చేసుకుని భవిష్యత్తులో ఇటువంటి ఎలక్షన్లు వచ్చినప్పుడు తమ తల్లిదండ్రులు చైతన్య పరుస్తామని భవిష్యత్తులో పౌరులుగా మారిన తరువాత తాము కూడా ఓటు హక్కు యొక్క విలువను తెలుసుకొని ఓటిని సక్రమంగా వినియోగిస్తామని అరుకువైన అభ్యర్థులకు ఎన్నుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతేకాక మండల అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు సామూహికంగా రాజ్యాంగంగా ప్రవేశికను ప్రతిజ్ఞ చేశారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్ల విజయవంతమైన ప్రజాస్వామ్య భారతదేశమును మనం చూస్తున్నామని ఎంఈఓ ఈ సందర్భంగా తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని అది రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వలన స్వేచ్ఛ సమానత్వం సౌభాగ్యంతో జీవించడానికి ప్రాథమిక హక్కులతో రక్షణ పొందడానికి వీలు కలిగిన రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వన భోజనంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు

గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహ ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది వన భోజన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మరియు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని వన భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను



ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువా వేసి ఘనంగా సన్మానించారు.

## కిట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రాం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొని మొక్కలు నాటి, మాట్లాడుతూ మొక్కల యొక్క ఆవశ్యకతను, మొక్కలను పెంచడం వల్ల వచ్చే ఉపయోగాలను తెలిపారు.అలానే కళాశాల దగ్గరలో గల పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినారు, ఈ కార్యక్రమంలో పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పిఅనిల్‌కుమార్ పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




# లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదు: రోల్ అబ్జర్వర్



బాపట్ల మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖల ప్రభుత్వం కార్యదర్శి, రోల్ అబ్జర్వర్ ఏ సూర్యకుమారి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై ఈఆర్ఓలు, ఏఈఆర్వోలతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె సమావేశం నిర్వహించారు. పర్చూరు, చీరాలలో నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటని అధికారులను సూర్యకుమారి నిలదీశారు. చీరాల, వేమూరు నియోజకవర్గాలలోని బి ఎల్ వోలు సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే కుదరదన్నారు. గైర్హాజరైన పర్చూరు ఈ ఆర్ ఓ కు మెమొ జారీ చేయాలని ఆదేశించారు. మృతుల ఓటర్లు తొలగింపు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం కొరకు అన్ని ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాకు 2.73 లక్షల దరఖాస్తులు వచ్చాయని, తక్షణమే వాటిని విచారించాలన్నారు. గడువు లోగా పరిష్కరించాలన్నారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ కేవలం 84 శాతం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలంటే ప్రతి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గడిచిన 8 నెలల్లో 3,163 మంది ఓటర్లు వలసలు వెళ్లడంపై ఆరా తీశారు. జనవరిలో సవరణ ఓటర్ల జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లాలో 4,42,377 గృహాలు ఉండగా, 17 లక్షల 90 వేల 116 మంది జనాభా ఉన్నట్లు చెప్పారు. నూతనంగా 14,556 మంది దివ్యాంగులకు ఓటు హక్కు కల్పించామ న్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలతోనూ అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 27వ తేదీ నాటికి జిల్లాలో 12,91,065 ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. యువతకు ఓటు హక్కు కల్పించడానికి క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మృతుల ఓటర్లపై విచారణ జరిపి తొలగిస్తామన్నారు. సీఎంఓకి వెళ్లిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 26 అర్జీలు పీజీ ఆర్ఎస్ లో నమోదు కాగా ఒక్కొక్కటిగా సమీక్షించారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సీఎం, మంత్రులకు వెళ్లిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాసిల్దార్లతో ఆర్డీవోలు సమీక్షలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలోకి తహసిల్దార్లు వెళ్లి విచారించాలని స్పష్టం చేశారు. ల్యాండ్ బ్యాంక్ ను మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమలు అభివృద్ధి కోసం భూమి అవసరమన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి



గిద్దలూరు, మేజరన్యూస్: గిద్దలూరు పట్టణము లో డిసెంబర్ నెల ఒకటవ తేదీన హిందూ సమ్మేళనం హైవే లో పోలం రెడ్డి బాలకృష్ణ స్థలము లో జరుప తలపెట్టిన హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని ఈ సమావేశానికి కార్య క్రమ నిర్వహణ కు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమర సత్తా జిల్లా అధ్యక్షులు సురే కృష్ణా రావు,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజ నేయులు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, బ్రహ్మానంద రెడ్డి విశ్వహిందూ పరిషత్,మంత్రి నాయక్, పాలం రెడ్డి బాల కృష్ణా రెడ్డి,ఆశూ లాల్ వ్యవస్థ ప్రముఖ పాల్గొనడం జరిగింది, ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం హిందూ ఐక్యత కోసం పాటు పడడం,మిని సమ్మేళనం విజయ వంతం లో ప్రతి హిందూ తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి: డిఏఓ



ముండ్లమూరు, మేజరన్యూస్: రైతులు ఖరీఫ్, రబీలో సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే వంట నష్టం పరిహారం వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో ఖరీఫ్ లో ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు. రైతులు ఈ క్రాప్ చేసుకున్న పంట పొలాల సర్వే నంబర్లు, పంటలను, ఆ సర్వే నంబర్ లోఎంత భూమి నమోదు చేశారు. అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ఓ జిల్లా క్షేత్ర సహాయ సంచాలకులు గంట శ్రీనివా సరావు, జిల్లా సహాయ గణాంకాధికారి ప్రసాదు, వ్యవసా య అధికారి ఎం.డి ఫరూక్, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

## రేపు వేమూరు కళాశాలలో జాబ్‌మేళా

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఉపాధి కార్యాలయం,సీడ్ ఆప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రణయ్ బుధవారం తెలిపారు.ఎకరో సాఫ్ట్ సొల్యూషన్స్, కేవెల్ గ్రూప్,మెడ్ ప్లస్ ఫార్మసీ,ఏ యూ బ్యాంక్ కంపెనీలు హాజరవుతాయన్నారు. వందకు పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. వేతనం రూ 10000,20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఎస్ ఎస్ సి, ఇంటర్,ఐటిఐ,డిగ్రీ,డిప్లమా,బిఎస్సి, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ,ఎంబీఏ,పీజీ విభాగాల వరకు చదువు కున్న18 నుండి 30 సంవత్సరాల మధ్య వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని,బయోడేటా లేదా రెస్యూమ్, విద్యా ర్హత సర్టిఫికెట్లు జిరాక్స్,ఆధార్ నకలు, పాస్పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 9988 85335 ను సంప్రదించవచ్చని ప్రణయ్ తెలిపారు.

## ఈనెల 29న జాబ్‌మేళా

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయ, మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన సింగరకొండ వద్ద గల ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి. ప్రణయ్ మరియు కళాశాల ప్రిన్సిపల్ సహేల్ బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఐ. సి. ఐ. సి బ్యాంక్ , ఏ. యూ బ్యాంక్ ,అపోలో టయర్స్ ,ఇలాగిరి ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలు హాజరవుతున్నాయని, 100 కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు.

# రుణాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలి

మార్కాపురం రూరల్ , మేజరన్యూస్: మార్కాపురం లోని డ్వాక్రా బజార్లో వెలుగు కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం తర్లపాడు కొనకనమిట్ల పొదిలి మండలాలకు సంబంధించిన వివో ఏ లకు ప్రాజెక్టులో నిర్వహిస్తున్న రుణాల రికవరీ. ఉమెన్ లేడ్ ఎంటర్ప్రైజెస్ ఎస్ ఎస్ హెచ్ జి ఇన్కమ్ ప్రొఫైల్ యాప్ సర్వే గురించి బ్యాంకు రుణాల గురించి ముఖ్యంగా బాల్య వివాహాల గురించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి జండర్ విషయాల పైన వివో ఏ లకు గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ టి. వసుంధర వివో ఏ లను రివ్యూ నిర్వహించారు అదేవిధంగా గ్రామస్థాయిలో పేదలతో పనిచేస్తున్న గ్రామ సంఘ వివో ఏలు చక్కగా పనిచేయాలని అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మహిళా సంఘ సభ్యులు అందరూ తీసుకున్న రుణాలు ద్వారా జీవనోపాలను మెరుగుపరచుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఐబి నరసింహారావు ఎస్వీఈపీ ఏ.పీఎమ్ సుబ్బారావు తర్లుపాడు ఏపిఎం రమేష్ మార్కాపురం ఏ.పి.యం. డి పిచ్చయ్య శ్రీనిధి మేనేజర్ సులోచన ఎల్ సి నాగభూషణం సీసీలు వివో ఎల్ అందరూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశానంతరం వెలుగు సిబ్బంది వివోఏలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుండి హెచ్డిఎఫ్సి బ్యాంక్ వరకు జెండర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# బాల్య వివాహాలు నేరం: ఎంపీడీవో జనార్ధన్

ముండ్లమూరు, మేజరన్యూస్: బాలికలకు యుక్త వయసు రాకుండా బాల్య వ్యవహారాలు చేసుకోవడం నేరమని, బాల్యవివాహాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించటం జరుగుతుందని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్యవివాహాలపై బుధవారం బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాల్య వివాహం ఒక సాంఘిక దురాచారమని, బాల్యవివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా, వారు కన్న కలలను దూరం చేస్తుందని బాలికలకు




వివరించారు. బాల్య వివాహాలపై బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, సీసీ కోటేశ్వరరావు, ఇతర అధికారులు, ఉపాధ్యాయురాలు, బాలికలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నేరమంటూ కొవ్వొత్తులతో భారీ ర్యాలీ

పొదిలి, మేజరన్యూస్: బాల్య వివాహాలు నేరమంటూ, బాల్య వివాహాల రహిత భారతదేశం కావాలని కోరుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి విశ్వనాధపురం సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీని తహసిల్దార్ కృష్ణారెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, యస్సై వేమన, ఎంపిడిఓ శోభన్ బాబుల తో కలిసిప్రారంభించారు.అనంతరం విశ్వనాధపురం సెంటర్లో మానవహారం నిర్వహించి ప్రజలకు బాల్య వివాహాల పట్ల పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సుధా మారుతి అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమంటు సుమారు




ఎనిమిది వేల మందికి పైగా విద్యార్థులతో, ఉపాధ్యాయులతో, పలు అధికారులతో సంతకాలను ఐసిడిఎస్ అధికారులు సేకరించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయం మహిళా పోలీస్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి: డిఎస్‌పి

ముండ్లమూరు, మేజరన్యూస్: సైబర్ నేరాలు పట్ల అవగాహనా కల్గి ఉండాలని, ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని డి. ఎస్. పి లక్ష్మి నారా యణ అన్నారు. స్థానిక కె. జి. బి. వి పాఠశాల లోని విద్యా ర్థులు కు నేరాలు పట్ల డి. ఎస్. పి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి. ఎస్. పి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైబ ర్ నేరాలు పట్ల తల్లిదండ్రులు కు తెలియచేయాలనీ కోరా రు. బాలికల కు బాల్యం లోనే వివాహాలు చేసుకోవద్దని మం చిగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు. బాలికల ఇల్లుకు వెల్లిన తర్వాత ఫోన్‌లో అపరాచిత వ్యక్తులు ఫోన్ చేసిన, మాట్లాడవద్దని అన్నారు. పేస్ బుక్, ఇంస్ట్రా గ్రామ్, వాట్సాప్ లో కొత్త వ్యక్తులు తో పరిచయాలు వద్దన్నా రు. ప్రస్తు



తం సమాజం లో జరుగుతున్న నేరాలు గురుంచి డి. ఎస్. పి అవగాహనా కల్పించారు. యువత రోడ్డు ప్రమాద లకు గురి అయ్యి మృత్యు వాత పడుతు న్నారని డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగర్తలు తెలియచేసారు. అనం తరం పాఠశాల ను పరిశీలించారు. ఆయన వెంట ఎస్. ఐ వై. నాగరాజు, ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని నగరం తాసిల్దార్ జి .నాంచారయ్య తెలియజేశారు. బుధవారం నగరంమండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సంబంధించి వరి కోత అన్ని గ్రామాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం అమ్మదలచిన పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఖరీఫ్ సీజన్లో పండించిన సాధారణ రకము క్వింటాకి రూ 2300, 75 కేజీల బస్తా రో 17 25 మరియు గ్రేడ్ ఏ



రకము కింటాకి రూ 2320/75 కేజీల బస్తా రూ 1740 చొప్పున అమ్ముకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ, జీడి సి ఎం ఎస్ ద్వారా నగరం మండల ఇంచార్జ్ వి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి కే నాగ శ్రీనివాసరావు, కే తిరుపతమ్మ పాల్గొన్నారు.

## నేడు ప్రధానోపాధ్యాయులకు సమావేశం

అద్దంకి, మేజరన్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఈనెల 28 గురువారం ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఎంపీడీవో బి. సింగయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండలప్రత్యేకాధికారి/జిల్లా అటవీశాఖాధికారి ఎల్. భీమయ్య హాజరవుతారన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సమావేశంలో తహసీల్దార్, పురపాలక కమిషనర్ హాజరవుతారన్నారు. కావున ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొనవలెనని ఎవ్వరికి ఎటువంటి మినహాయింపు లేదని అన్నారు. మండలం లోని సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశమునకు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు.

## రెండు బీరువాలు బహుకరణ



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మేజర్ పంచాయతి మొదటి సర్పంచ్ గొల్లపూడి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం వారి మనవడు గొల్లపూడి సుబ్బారావు, చీమకుర్తి తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బుధవారం చీమకుర్తి పురపాలక సంఘం కార్యాలయమునకు రెండు ఐరన్ బీరువాలు బహుకరించియున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ,రామక్రిష్ణయ్య, మేనేజర్ పి.పోజురాజు, ఇంజనీర్ ఎం.. మరియదాసు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, ఆల్కహాల్, సైబర్ నేరాలపై అవగాహన



కంభం, మేజరన్యూస్: జిల్లాఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని ఆల్ఫా హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆల్క హాల్, గంజాయి, బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన కంభం పోలీ సులు. ఈ సందర్భంగా సీఐ కె. మల్లికా ర్జున రావు, ఎస్సై నరసింహారావు మాట్లా డుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరా లు ఎక్కువ అవుతున్నాయని, ఈజీ మనీ పేరిట విద్యార్థులకు డబ్బు ఆశచూపి ంచి అనేక రకాలుగా మోసం చేస్తున్నా రని ఇలాంటి సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టారీత్యా నేరం



తాళ్ళురు, మేజరన్యూస్: వివాహం అనేది శారీరకంగా, మానసికంగా రెండు జీవితాలను కలిపే బంధం. అయితే పెళ్లికి మనసు, ఆర్థిక పరిస్థితి, అనుకూలత అన్నీ ముఖ్యమే. 20 ఏళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య వివాహం చేసుకున్న వారికి ఒకరి నొకరు అర్థం చేసుకోవడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. అని ఎమ్ పి డి వో.కే సుందర రామయ్య తెలిపారు మండల కేంద్రమైన తాళ్లూరులో బాల వివాహ రహిత భారత్ కార్యక్రమం . ర్యాలీని జెడా ఊపి ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల కఠిన నిబంధనలు తీసుకొచ్చిందని తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చైల్డ్ మ్యారేజ్ల వల్ల బాలికల భవిష్యత్ అంధకారమవుతుందని అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకటరావు ఏపీ ఓ మురళి ఎమ్ ఈ వో జీ సుబ్బయ్య ఏ పి ఎం దేవ రాజ్ అంగనవాడి సూపర్వైజర్ కార్యకర్తలు పాల్గొన్నారు



## మాలధారణ స్వాములకు నాయుడు భోజన వితరణ

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లేరహదారిలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన ప్రముఖులు తిరుమలశెట్టి శ్రీరాములు నాయుడు తన పుట్టినరోజు సందర్భంగా భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వామి పీఠంస్వాములు శ్రీరాములునాయుడు ధర్మపత్ని రాజ్యలక్ష్మి పిల్లలు సాయికార్తీక్, శ్రీనివాసులు నాయుడు, పావని, సుశాంత్‌లను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి భిక్షదాతలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో భిక్షదాతలు, మాలధారణ స్వాములు,స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## రుద్రపూజలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



గిద్దలూరు మేజర్‌న్యూస్:పట్టణంలోని రామకృష్ణమఠంలో నిర్వహించిన రుద్ర పూజా కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బెంగళూరు నుంచి పూజకు హాజరైన పీఠాధిపతి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో హనుమంత రెడ్డి,యోగ టీచర్ నారాయణరెడ్డి, ఈ.వెంకట్రామి రెడ్డి, ఎం.వెంకటరామిరెడ్డి, వేమారెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్లో తనిఖీలు




రాచర్ల మేజర్‌న్యూస్: గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య రాచర్ల పోలీస్ స్టేషన్ను బుధవారం సందర్శించారు,ఈ సందర్భంగా స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్లను పరిశీలించారు. రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. గంజాయి, జూదంపై ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పురుగుమందుల పిచికారి చేసే సమయం ఎంతో కీలకం

తాళ్ళూరు,మేజర్‌న్యూస్: రైతులు పురుగు మందుల పిచికారిలో మెళకువలు పాటించాలి? ఏపంట అయినా, ఏదశలో ఉన్న, పురుగు మందులు, పిచికారీ చేసేటప్పుడు మెళకువలు పాటించాలని, అప్పుడు మందులు సమర్థవంతంగా పని చేస్తాయని, మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. రామభద్రాపురం, నాగం బొట్లపాలెం, గంగవరం గ్రామాల్లోని పొలం పిలుస్తోంది కార్యక్రమం భాగంగా రైతులకు కొన్ని సూచనలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ముందుగా మండల, పంచాయతీలో గల నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన రోడ్లు, కాలువలు, స్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులకు రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఎమ్మార్పీ ధరకు మాత్రమే వ్యాపారస్తులు ఎరువులను రైతులకు విక్రయించేలా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం 1400కోట్ల రూపాయలను పంచాయతీకి ఖాతాలకు జమ చేసిందని తెలిపారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఎంపీపీ ఇంటూరి సుశీల, ఎంపీడీవో రత్న జ్యోతి అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు మండల పరిషత్ కార్యాలయం మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మూలనకై చేపడుతున్న చర్యలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారమని, చట్టరీత్యా నేరమని, అందు వల్ల మహిళ యొక్క విద్య, ఆరోగ్యం, రక్షణ, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసుల పాత్ర బాల్య వివాహాలను నిర్మూలించడంలో ఎంతైనా ఉంటుందన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి బాలవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ప్యారా లీగల్ వాలంటీర్ బ్లెస్సింగ్ టన్, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురస్కారం, మెమెంటో అందుకున్న డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: హైదరాబాద్, ఎల్ సి ఇ యస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమ వేదిక పై చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ శ్రీ అభయ కళ రాధన సాంస్కృతిక సాహిత్య సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావుకు జాతీయ ఆధ్యాత్మిక సేవ రత్న పురస్కారం, నేషనల్ విజన్ ఎక్సలెన్స్ అవార్డుతో బాటు మెమెంటో, రజిత పతకం, పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూస్ 9 ఛానల్ ఇన్చార్జి విక్రమ్ ,వారి బృందం తో పాటు నృత్య గురువులు లక్ష్మీ, పావని చేతుల మీదుగా సర్టిఫికెట్ , మెమెంటో తో ఘనంగా సత్కరించారు.లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరరావు, నాసిర్ లు మద్దాళి మాధవరావుకు అభినందనలు తెలియజేశారు. చిన్నారులను ప్రోత్సహిస్తే. కార్యక్రమలో గౌరవ అతిథులుగా శ్రీమతి శ్రావణి ఫిలిం యాక్టర్ శ్వేత సామాజిక వేత్త ఇష్టంశెట్టి హనుమంతరావు తో పాటు దేవస్థానం కమిటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కల కోసం కలల అభివృద్ధి కోసం నిరంతరం పాటుబడేటు వంటి వ్యక్తి డాక్టర్ మద్దాళి మాధవరావు అని కొనియాడారు. అనంతరం డా.మద్దాళి మాధవరావును ఘనంగా సత్కరించి మేమెంటో, సర్టిఫికెట్, రజక పత్రం ను అందజేసి గౌరవంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రావణి, సినీటీవీ ఆర్టిస్ట్ ఆదినారాయణ, సామాజిక వేత్త ఇష్టం శెట్టి హనుమంతరావు, ఎల్ సి ఇ ఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు. బుచ్చేస్వర రావు పాల్గొన్నారు.

# వాహనాలు అతివేగం ప్రమాదం: ఎస్ఐ



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో బైకులను ఆటోలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. అనంతరం ఈచలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## బాల్య వివాహాలు నిషిద్ధం: నాగమణి

కురిచేడు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడు గ్రామంలో బుధవారం బాల్య వివాహ రహిత భారత్ అనే కార్యక్రమాన్ని ఐసిడిసి సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసి సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ బాల్యంలో వివాహాలు చేయటం వల్ల ఆమె కుటుంబంలో అనేక రకాలైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆడపిల్ల చదువు వలన ఆ కుటుంబ యూనివర్సిటీగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.సతీష్‌బాబు, వెలుగు ఏపీఎం సైమన్ ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## పచ్చిరొట్ట పంటలతో భూమి సారవంతం:ఏడీఏ ఇ.వి.రమణ

సిఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు తమపొలాల్లో పంటలు వేసేముందు పచ్చిరొట్ట పంటలైన జనుము, జీలుగ, పిల్లి పెసరలను వేయాలని పచ్చిరొట్ట పంటల వలన భూమి శక్తివంతంగా సారవంతంగా ఉంటున్నట్లు కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ.వి.రమణ అన్నారు. బుధవారం మండలంలోని దర్శిగుంట్ల, అంబవరం కొత్తపల్లి గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ ఈ.వెంకటరమణ, ఏవో సంపత్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పావలిశ్రీనివాసులు, అంబవరం సర్పంచ్ కొండూరు వెంకటయ్య, వ్యవసాయ సిబ్బంది, ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రైతులకు సమగ్ర యాజమాన్యంపై అవగాహన

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నరసింహుని పల్లి,పుల్లారెడ్డిపల్లి గ్రామాలలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సమగ్ర యాజమాన్యంపై అవగాహనను వ్యవసాయ అధికారి రాజశ్రీ, ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియలు వివరించారు. బీమా చేయించుకోదలచిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఫోన్ నెంబర్‌తో వెళ్లి సిఎస్సి సెంటర్లలో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పుల్లారెడ్డిపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధి పథకం గ్రామసభలు

తాళ్ళూరు మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో రెండో సారి పనులు గుర్తింపు కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ కె.సుందర రామయ్య తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏపీవో ఈ సీలు ఫీల్డ్ ఆ సిస్టెంట్లతో ఎంపీడీఓ. కె.సుందరరామయ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మల్కాపురం,కొత్తపాటివారిపాలెం, తురకపాలెం 30న మాధవరం, శివరాంపురం,లక్కవరం డిసెంబర్ 3న వెలుగువారిపాలెం, బొద్దికూర పాడు ,4న తాళ్లూరు,దోసకాయల పాడు,5న నాగంబొట్లపాలెం, బెల్లంకొండవారిపాలెం, 6న మన్నేపల్లి ,రామభద్ర పురం, 7న విఠలాపురం,తూర్పు గంగవరం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏపీ. ఓ మురళి ఈ సి ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఓటర్ల నమోదు ప్రక్రియ పక్కాగా ఉండాలి

## ఓటర్ కార్డుకు ఆధార్ మ్యాపింగ్ వంద శాతం పూర్తికి చర్యలు తీసుకోవాలి
## ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ.సూర్యకుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఫోటో ఓటర్ల జాబితాను ఏలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పక్కాగా రూపొందించడంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ. సూర్య కుమారి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ. సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి ఎస్-ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుచున్న 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను అధికారులు వివరించారు కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామన్నారు. వంద శాతం ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వర రావు, వరకుమార్, వెంకట శివరామిరెడ్డి, ఎం. వెంకట సత్యనారాయణ, ఎ.ఈ.ఆర్.ఓలు, వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, బీజేపీ ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం రఘురాం తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే దామచర్లను కలిసిన తన్నీరు ఆంజనేయులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ని ఆంధ్ర ప్రదేశ్ వడియరాజుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వడియరాజుల స్థితిగతుల గురించి మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీకి కష్టపడి పనిచేసిన వడియరాజులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించి రాజకీయంగా ఎదగటానికి కార్పొరేషన్ ద్వారా ఎక్కువ నిధులు కేటాయించి ఆర్థికంగా ఎదగడానికి సహకరించాల్సిందిగా కోరగా దానికి స్పందించిన శాసనసభ్యులు వడియరాజులకు అన్ని విధాల సహకరించి వారి అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తన్నీరు వీర సాయి ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షులు తన్నీరు రాజేంద్ర ప్రసాద్, కుంచాల వెంకట సాయి, కుంచాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి: డిఎంహెచ్ఓ

బాపట్ల, మేజర్‌న్యూస్: వరల్డ్ ఎయిడ్స్ డే - 2024 సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగము వారి ఆధ్వర్యంలో పట్టణములో సూర్యలంక బీచ్ నందు ఎయిడ్స్/హెచ్ఐవి గురించి ప్రజలకు అవగాహన కల్పించుటకు స్టాల్ ప్రారంభించారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన స్టాల్ నందు హెచ్ఐవి ప్రివెన్షన్ లో పనిచేస్తున్న ఎన్జీవో స్టాఫ్ (గ్రామసిరి, మహిళా మండలి) ప్రజలకు అందుబాటులో ఉంటారని హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తారని వారి సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. బాపట్ల జిల్లాలో సమగ్ర సలహా పరీక్ష కేంద్రాలు ఐ.సి.టి.సి -07(చీరాల, అద్దంకి, మార్టూరు, బాపట్ల, రేపల్లె, పర్చూరు,వేమూరు) కేంద్రాలు గర్భిణి స్త్రీలకు పి.పి.టి.సి కేంద్రాలు -02 (బాపట్ల, చీరాల) అందుబాటులో ఉన్నాయి. అలాగే జిల్లాలో ప్రతి పబ్లిక్ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రులలో ఉచిత హెచ్ఐవి పరీక్షలు చేస్తారు. ప్రతి ఒక్కరు వారి ఎయిడ్స్ (హెచ్ ఐ వి) స్థితిని తెలుసుకొని ఆరోగ్యముగా ఉండాలని అలాగే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటం ప్రతి ఒక్కరి బాధ్యత కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏపీ శాక్స్ జిల్లా మేనేజర్ జాని భాష, టిఐ ఎన్జీఓస్ గ్రామసిరి ,మహిళా మండలి పాల్గొనడం జరిగింది.





# కారుణ్య నియామకాన్ని అందజేసిన ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణించిన హోంగార్డ్ సతీమణికి కారుణ్య నియామకపత్రాన్ని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అందజేశారు. మార్కాపురం సబ్- డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ 10.05.2023న మరణించిన హోంగార్డ్ పి.శ్రీను సతీమణి పి.కామక్కకి కారుణ్య నియామకం కింద హోమ్ గార్డ్ ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలన్నీ కూల్చివేస్తాం

## మీడియాతో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లీలాకృష్ణ



పొదిలి, మేజర్‌న్యూస్ : పొదిలి పరిధిలోని నిర్మమహేశ్వర స్వామి, పోలేరమ్మ, పొదిలమ్మ, పృదులగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానాల భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన జీవో నెంబర్ సెక్షన్ 83 కింద నోటీసులు జారీ చేసి అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని పొదిలి దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లీలాకృష్ణ బుధవారం నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన సర్వేనెంబర్ 424/2లో 3:26 సెంట్లు భూమిలో గోశాలలో నిర్మించిన అక్రమ కట్టడాలకు సంబంధించి ఆర్డీ నోటీసులు జారీ చేశాము,నెల రోజుల్లో గోశాలలోని అక్రమ కట్టడాలు అన్నిటిని కూల్చివేస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ దేవాదాయ శాఖ భూములను ఎంతటి వారు ఆక్రమించుకున్న సరే నోటీసులు జారీ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు కూడా ఆదేశాలు వచ్చాయని స్పష్టం చేశారు. చట్టం తన పని తన చేసుకుని పోతుందని కూడా అన్నారు. అక్రమ కట్టడాలు అన్నిటిపై చర్యలు తీసుకుంటారని అడగగా అందుకు ఈవో స్పందిస్తూ అంచలంచెలుగా అన్నింటిపై చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ సంబంధించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సహకారంతో అన్ని ఆలయ భూములను స్వాధీనం పరుచుకుంటామని తెలియజేశారు.

## మృతుల ఓటర్ల తొలగింపు చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖల ప్రభుత్వం కార్యదర్శి, రోల్ అబ్జర్వర్ ఏ సూర్యకుమారి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై ఈఆర్ఓలు, ఏఈఆర్వోలతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె సమావేశం నిర్వహించారు. పర్చూరు, చీరాలలో నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటని అధికారులను సూర్య కుమారి నిలదీశారు. చీరాల, వేమూరు నియోజకవర్గాలలోని బి ఎల్ వోలు సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే కుదరదన్నారు. గైర్హాజరైన పర్చూరు ఈఆర్ఓకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. మృతుల ఓటర్లు తొలగింపు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.




ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డు ఐటీఐ కాలేజీలో వచ్చే జనవరి నెలలో జరుగునున్న ఇస్తెమా కార్యక్రమం ఏర్పాట్లును ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ బుధవారం పరిశీలించారు.

# కిమ్స్‌లో క్లిష్టమైన లాపరోస్కోపిక్ అడ్రినల్ కణితి సర్జరీ విజయవంతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలోనే తొలిసారిగా కిమ్స్ హస్పిటల్‌లో లాపరోస్కోపిక్ అడ్రినలెక్టమీ క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతం అయినట్లు హాస్పిటల్ బృందం తెలిపింది. 40 సంవత్సరాల వయస్సు గల మహిళ గత ఆరు నెలలుగా కడుపు నొప్పి, హై బిపితో బాధపడుతూ కిమ్స్ హాస్పిటల్‌ను సంప్రదించింది. అక్కడి డాక్టర్స్ ఆమెను పరీక్షించి తన అడ్రినల్ గ్రంధిలో కణితి ఉందని నిర్ధారించి దానికి సర్జరీ అవసరం అని నిర్ణయించినారు. ప్రముఖ లాపరోస్కోపిక్, గ్యాస్ట్రో సర్జన్ డా.కార్తీక్ బాబు పెరుమాళ్ళ వైద్యబృందం ఆమెకి లాపరోస్కోపిక్ పద్ధతిలో ఎటువంటి కోత లేకుండా ఆ కణితిని విజయవంతంగా తొలగించారు. అడ్రినల్ గ్రంధి నుంచి ఏర్పడిన కణితిలు తొలగించడం చాలా క్లిష్టతరం అని, ఆపరేషన్‌లో రక్తస్రావం, బిపి పెరగడం వల్ల ప్రాణంతకం. అందువల్ల ఇటువంటి సున్నితమైన ఆపరేషన్లు లాపరోస్కోపిక్ పద్ధతిలో చేయడం అరుదు, సాహసం అని డాక్టర్ కార్తీక్‌బాబు పెరుమాళ్ళ తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేసిన వైద్య బృందం డాక్టర్ కార్తీక్ బాబు, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూషలను కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి అభినందించారు. ప్రకాశం జిల్లాలో క్లిష్టమైన వ్యాధులకు అన్ని రకాలైన సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన వైద్య బృందం కలిగి ఉండటం జిల్లా ప్రజలకు మేలు చేకూరుస్తుందని, కాలక్రమేణా అన్ని అత్యాధునిక పరికరాలు, సేవలు అందించటంలో కిమ్స్ హాస్పిటల్ ముందు ఉంటుందని హాస్పిటల్ ఈ.డి టి.గిరినాయుడు చికిత్స తెలుపుతూ వైద్యబృందాన్ని అభినందించారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




కర్లపాలెం, మేజర్ న్యూస్.సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ, మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "బాల్ వివాహ్ ముక్తి భారత్" కార్యక్రమంపై కర్లపాలెం మండల సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కె.రవి ప్రదీప్ మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు కమిటీలను ఏర్పాటు చేసి, బాల్య వివాహ రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాక్సెస్ టు జస్టిస్ జిల్లా కో ఆర్డినేటర్ బడుగు కిషోర్,సిఫార్డ్ కో ఆర్డినేటర్ ప్రభాకర్,కర్లపాలెం పంచాయతీ మహిళా సంరక్షణ కార్యదర్శి సౌందర్య,పారా లీగల్ వాలంటీర్ ఖాన్, సిఫార్డ్ సిబ్బంది నాగరాజు,రామక్రిష్ణ,దేవ య్య, అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను వినియోగించుకోవాలి



కర్లపాలెం, మేజరన్యూస్: కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామంలో జరుగుతున్న 104 వైద్య సేవలను బుధవారం ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు పరిశీలించారు. బీపీ ,షుగర్ తదితర దీర్ఘకాళికంగా బాధపడుతున్న వృద్ధులను క్రమం తప్పకుండా పరీక్షలు చేసి మందులను ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు,ఏ ఎన్ ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజరన్యూస్: కర్లపాలెం సంఘం డెయిరిలో దూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు కె.ప్రసాద్,శివరామకృష్ణ, ఉమామహేశ్వరరావు, పొట్లూరి ఆంజనేయులు తదితరులు పాల్గొని 50 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు బేతాళం సుబ్బరాజు, కార్యదర్శి జిడుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## వద్దినేనివారిపాలెంలో పొలం పిలుస్తుంది



జరుగుమల్లి, మేజరన్యూస్: వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని వద్దినేని వారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కంది పూత దశలో వచ్చే సనగా పచ్చ పురుగు మారుకా మచ్చల పురుగు మరియు కాయ ఈగ వలన రైతులకు పంట నష్టమని ఈ సందర్భంగా రైతులకు వివరించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రవి సీజన్లో 2024 25 సంబంధించి ప్రకాశం జిల్లాలో ఆరు రకాల పంటలకు బీమా వర్తిస్తుందని ఆయా పంటల ప్రీమియం వివరాలు తెలియపరచడం జరిగిందన్నారు.

# సూపర్ సిక్స్ అమలు చేయాలి: శ్రీధర్ డిమాండ్



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్దీ భాగ్య శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించి ముఖ్య ఉద్దేశం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీధర్ అన్నారు.స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూ/- అందించాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని, ప్రతి రైతుకి ఏటా 20, 000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, మహిళలకు చేయూత పథకం తక్షణమే అమలు చేయాలని, ఇంటింటికి రక్షిత త్రాగు నీరు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గోకులాలు ఏర్పాటు చేసి పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

## 29 నుండి సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే



అద్దంకి, మేజర్న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 29 నుండి సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే ను సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో బి సింగయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా సదరు పరిశ్రమల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవడం ద్వారా, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ విధానాల రూపకల్పన కు ఉపయోగించుకోవడం కోసం, మరియు వీరికి అవసరమైన శిక్షణ ఇతర సదుపాయాల కల్పన కోసం ఈ సర్వే లో వచ్చిన వివరములను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సర్వేపై శిక్షణ ఇవ్వడం జరిగిందని గురువారం వీరి ద్వారా ఆయా సచివాలయాల్లో పనిచేసే మిగిలిన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఈనెల 29వ తేదీ శుక్రవారం సచివాలయ సిబ్బందిచే జరిపే ఈ సర్వేకు మండలం లోని పరిశ్రమల యజమానులు అందరూ సహకరించి , సర్వే కు అవసరమైన సమాచారాన్ని అందించవలసినదిగా కోరారు.

## మంచికలపాడు, నాయుడుపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలంలోని మంచికలపాడు మరియు పి నాయుడు పాలెం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయ ధి కారి డి.వి. భాస్కర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు ,కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. రబీ లో ప్రధాన మంత్రి పసల భీమ యోజన క్రింద పంటల వారీగా ,ఎకరానికి శ నగ : 368, వరి : 215, జొన్న:60,మినుము:102, ఎండు మిరప :525 రూపాయిలు భీమ క్రింద చెల్లించాలి అని తెలియ పరిచారు. డ్రోన్ టెక్నాలజీ ద్వార పురుగు మందులు పిచికారీ గురించి వివరించారు. వరి పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు ఉన్నట్లు గమనించి నివారణకు కారటప్ హైడ్రోక్లో రైడ్ 2.0 గ్రాములు లేదా ఫ్లూబెండమై డ్ 0.1 ఏ ల్ పిచికారీ చేయాలని చూచించారు.ఈ కార్యక్రమ ంలో రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో సబ్సిడీ పై పనిముట్లు, పైపులు రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్ , వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జువ్వలేరు, ఈగలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజరన్యూస్: మండలంలోని జువ్వలేరు, ఈగల పాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి జైనులుద్దీన్ మొదట రైతులతో ముఖాముఖి నిర్వహించారు.తరువాత కంది పంటలో క్షేత్ర సందర్శన చేశారు. కంది పంట మధ్య మధ్యలో కంది మొక్కలు ఎండిపోవడం గమనించారు. దీని నివారణకు ట్రైకోడెర్మా విరిడి వాడటం వల్ల వేరుకుళ్ళు, మాగుడు తెగులు, ఎండు తెగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునన్నారు.ప్రతి రైతు పలు పంటలకు ట్రైకో డెర్మ విరిడి వాడి అధిక వర్షాల సమయంలో వచ్చే తెగుళ్లను వ్యాపించకుండా చేయవచ్చని చెప్పారు. ట్రైకోడెర్మా విరిడి ఎకరాకు 4 కిలోలు చొప్పున ఇసుకతో కలుపుకొని గాని, వేప పిండిలో బాగా చివికిన పశువుల ఎరువులో కానీ, తేమ ఉన్నప్పుడు వేయాలని తెలిపారు. దీనిని రసాయనిక ఎరువులతో కానీ, రసాయనిక పురుగు మందులతో కానీ కలపకూడదు. దీనిని చల్లని, పొడి ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలని, పంటలు ఏ దశలో ఉన్నప్పుడైనా వేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి తెలి పారు.ట్రైకోడెర్మా విరిడి వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు అందుబాటులో ఉందని దీనిని ఉపయోగించి కంది పంటలో మరియు మిరప పంటలో భూమి ద్వారా వ్యాపించే తెగుళ్లను నివారించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్ధక సహాయకులు మరియు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు



కొనకనమిట్ల, మేజరన్యూస్: మండలంలోని వెలిగండ్ల ప్రధాన రహదారికి ఇరువైపుల సైడ్ కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్త,చెదరాన్ని తొలగించే పనులు సర్పంచి పాతకోట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గుర్రం బాబు పర్యవేక్షణలో కూలీల ద్వారా చేపట్టారు. కాలువల్లో ఎక్కడ మురుగు నీరు అక్కడే నిలువ ఉండి దుర్వాసన వెధజల్లేది .దీనికి తోడు దోమలు, ఈగల వ్యాప్తికూడ పెరిగిం దని, కాలవల్లో మురుగు మట్టి తీయడం వల్ల పారిశుధ్యం మెరుగు పడుతుందని గ్రామస్తులంటున్నారు. పనులు చేయిస్తున్న సర్పంచి కార్యద ర్శులకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## బీసీ హాస్టల్ ను పరిశీలించిన ఎంపీడీఓ



కర్లపాలెం, మేజరన్యూస్: కర్లపాలెం బీసీ బాలుర హాస్టల్ ను ఎంపీడీఓ బుధవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, బోజనంను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.10 లో విద్యార్థులు కనబరుస్తూన్న ఫలితాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డి వి ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తుంది'



వెలిగండ్ల, మేజరన్యూస్: మండల పరిధిలోని మొగల్లూరు మరపుగుంట్ల తదితర గ్రామాల్లో బుధవారం నాడు స్థానిక వ్యవసాయ అధికారి రంగ కృష్ణ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని జరిపారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో ఈ సీజన్లో చేసిన మినుము పెసర వరి జొన్న తదితర పంటలకు ఈ క్రాప్ చేపించుకొని పసలి బీమా గాను వివిధ పంటలకు నగదు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు కంది వ రి పంటలోకు సోకు తెగుళ్ల గురించి వాటిని నివారణకు తగిన బంధువులు వాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంద్ర గోపాల్ రెడ్డి ఆ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## చింతల, మర్రిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

పెద్ద దోర్నాల, మేజరన్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లోని మినుము, జొన్న, మిరప పంటలను సందర్శన చేసి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. రసాయన ఎరువులు లను తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పంటలు సాగుచేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఈ.ఓ చైతన్య కుమార్, వి. ఏ. ఏ.పరిపూర్ణ, వీ.హెచ్.ఏ. నీలా నాయక్ రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతుల్లో సాగు ద్వారా అధిక దిగుబడులు



పంగులూరు, మేజర్‌న్యూస్: సాంకేతిక పద్ధతులు అవలంభించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక ఫల సాయం సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించ గలరని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు అన్నారు. చిన్నమల్లవరం, పంగులూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగ రైతులు సాగుచేసిన, వరి, శనగ పంటలు పరిశీలించారు.తరువాత గ్రామసభ నిర్వించారు. ఈసమవేశంలో కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు సాగు విధానంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని చెప్పారు. భాస్వరం ఎరువులు ఆఖరి దుక్కిలోనే వేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు, ప్రకృతిలో లభించే ఆకులు అలములతో తయారు చేసుకునే జీవామృతం వంటి కషాయాలు పైరుపై పిచికారి చేసి తెగుళ్లు, పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.సాంకేతిక వ్యవసాయ అధికారి వెంకటరమణ మాట్లాడుతు ఈ రబీ కాలమునుండి రైతులు సాగుచేసిన పంటలకు పంటల భీమా మీసేవ లోగాని సచివాలయం లోగాని చేయించాలని, శనగకు ఎకరాకు 54 రూపాయలు ,మొక్కజొన్నకు ఎకరాకు 105 రూపాయలు, వరికి 126 రూపాయలు చెల్లించి పంటల భీమా చేయించుకోవాల్సిందిగా కోరారు. రబీ 2024-25 కాలానికి పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సమవేశములో రైతు సేవాకేంద్రం సిబ్బంది అల్జెందర్, నవనీత, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ముమ్మరం



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి లేబర్ బడ్జెట్ తయారు చేయు నిమిత్తం ప్లానింగ్ గ్రామసభ నిర్వహించారు. సభ నిర్వహణకు ముందు గ్రామ మ్యాప్, రిసోర్స్ మ్యాప్, సీజనల్ మ్యాప్‌లు తయారు చేసి బడ్జెట్ తయారు చేసే విధానం గ్రామస్తులుకి ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది తెలియజేశారు. తరువాత సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభకు ముఖ్య అతిధిగ ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వెంకటస్వామి హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి వచ్చే విధంగా అవగాహనా కల్పించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అంగన్వాడీ సూపర్వైజర్ కృష్ణవేణి




తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహ రహిత భారత్ అనే కార్యక్రమం పై అవగాహన కల్పించి, ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలు చేయడం వల్ల బాలికలు అనారోగ్యం బారినపడతారన్నారు. బాలిం తలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. 18 సంవత్సరాల వరకు బాలి కలకు వివాహాలు చేయకూడద న్నారు. దీనివల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు కలుగు తాయన్నారు. విద్యావికాసాలకు బాల్య వివాహాలు అవరోధం అని అన్నారు.బాల్యవివాహాలను చేయకుండా గ్రామాల్లో అవగాహన కలిగించాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,ఉపాధి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సమన్వయ అధికారి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నల్లో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మృతికతనిఖీ చేసిన జిల్లా సమన్వయ అధికారి సూరిబాబు పెద్ద దోర్నాలలో సామాజికఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు న్యాయమైన మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని వైద్యులకు సూచించారు. రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వైద్యులంతా తప్పని సరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇన్ పేషెంట్. బయట రోగుల విభాగం మందుల గది. ప్రసూతి. ఆరోగ్య విభాగాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్. ఇంజక్షన్లు, టీకాల గదులని పరిశీలించి. తనిఖీ చేయడం జరిగింది. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రులలో గల సౌకర్యాలు అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్రే, పరికరాలు. పోస్ట్మాస్టర్ రూము. కాంపౌండ్‌వాల్ త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్డెంట్. డాక్టర్.నాగ మల్లేశ్వరి. డాక్టర్లు లావణ్య. డాక్టర్ అరుణ్‌సాగర్, డాక్టర్ కళా సంధ్య, వైద్య సిబ్బంది వెన్న పిచ్చిరెడ్డి. ఆరోగ్య మిత్ర మందగిరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆయుర్వేద ప్రయోజనాలపై అవగాహన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్ కమిషనరేట్ దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 26 నవంబర్ 2024 నుండి 25 డిసెంబర్ 2024 వరకు 'దేశ్ కి ప్రకృతి పరిరక్షణ అభియాన్' ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆయుర్వేద ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా వెళ్లడం జరుగుతుంది అని కొత్తపట్నం ఆయుర్వేద వైద్య అధికారి ఎంహెచ్ రామారావు తెలిపారు. అంకితమైన మొబైల్ అప్లికేషన్ ద్వారా జాతీయ స్థాయిలో 1 కోటి మందికి పైగా వ్యక్తుల ప్రకృతిని అంచనా వేయడానికి ఈ చొరవ ప్రయత్నిస్తుంది. నెల రోజుల పాటు జరిగే ఈ ప్రచారంలో ఆయుర్వేద కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుండి విద్యార్థులు, అధ్యాపకులు అలాగే వైద్య అధికారులు ఆయుర్వేద అభ్యాసకులు ప్రకృతి మదింపుదారులుగా ఉంటారు. ఈ కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేయడంలో మీ చురుకైన భాగస్వామ్యం మరియు మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నాము.ఈ కార్యక్రమంలో భాగంగా మన మండలంలోని ఆయుష్మన్ ఆరోగ్య మందిర్,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల,కొత్తపట్నం నందు కూడా వ్యక్తుల ప్రకృతి ఆధారిత నమోదు కార్యక్రమం ప్రారంభించబడుతుంది. ప్రజలు అందరూ ఈ అవకాశమును సద్వినియోగపరచుకొని ప్రకృతి అంచనాల ద్వారా వైద్య సలహాలను పొందవలసిందిగా కొరారు.

## కుటుంబ సర్వేయన్ పిసియల్ నమోదు తప్పనిసరి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నిగ్రామాలలో కుటుంబ సర్వే జియోట్యాగింగ్ అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతకు సంభందించి యన్ పి సి యల్ నమోదును వీలైనంత త్వరగా ప్రజలు చేయించుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా డియల్ డిఓ మాట్లాడుతూ మండలంలో ఇంటింటి కుటుంబసర్వే నమోదు సుమారు 63శాతం జరిగినట్లు ఇంకా 37శాతం మంది ప్రజలు కుటుంబసర్వే జియోట్యాగింగ్ చేయించుకోవాలని దూరప్రాంతాల్లో జీవనోపాధికి వలసవెళ్లిన కుటుంబాలు తమగ్రామాలలో సర్వే సిబ్బందిని సంప్రదించి తప్పనిసరిగా భాద్యతగా గుర్తించి సర్వేనమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు జమలు తమఖాతాలలో నమోదు కావడానికి యన్ పి సి యల్ తప్పనిసరిగా చేయించుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదుజమకు అర్హత పొందాలని సమీపంలోని బ్యాంకులలో లేనిపక్షంలో పోస్టాఫీసులో యన్ పి సి యల్ నమోదు చేయించుకోవాలని డియల్ డి ఓ కె.శ్రీనివాసరెడ్డి మండల ప్రజలకు సూచించారు.

## వర్షితరెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్ : కనుబుద్ది రమణారెడ్డి (బజాజ్ )కుమార్తె వర్షిత రెడ్డి పుట్టిన వేడుకలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు గుంటూరి పిచ్చిరెడ్డి, కారుమూరి వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తాం : మనోజ్‌కుమార్



నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: పాస్టర్స్ యూనియన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల పాస్టర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కండ్లగుంట గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చిలో సంఘ కాపరి ఉసురుపాటి దానియేలు అధ్యక్షతన దేవుని కృప ట్రస్ట్, మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తేళ్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండల పాస్టర్స్ యూనియన్ సంఘ కాపరులు గతంలో కూటమి పార్టీ విజయానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎరిచర్ల డేవిడ్, గడ్డం ఇశ్రాయేలు పారి దావీదు నంబూరి భాస్కరరావు రెబ్బవరపు రాఘవరావు దార్ల కోటేశ్వరరావు వివిధ గ్రామాల సంఘ కాపరులు పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం ఏర్పడి 75 వసంతాలు పూర్తయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి తెలిపారు. మంగళవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు మాస్టర్ నాగమల్లేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, భారత్ స్కౌట్స్ ఏగైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు, జిల్లా కోశాధికారి పి.వెంకట్రావు, చెక్క కోటేశ్వరరావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు మాట్లాడారు. అనంతరం విద్యార్థులచే లగునాటిక ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు ఉమామహేశ్వరి షకీలా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విధులతోపాటు ఆటవిడుపు అవసరం జిల్లా ఎస్ఈ



బాపట్ల మేజర్‌న్యూస్: నిత్యం విధి నిర్వహణలో తలనమునకలయ్యే విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆత్మీయలను పంచుకుని ఆనందాల హరివిల్లులయ్యారు. బుధవారం కుటుంబ సభ్యులతో సహా సూర్యలంక తీరాన ఆదర్శనగర్ లోని నగరవనం పార్కులో కార్తీక వన సమారాధన నిర్వహించారు. సరదా సరదా ఆటపాటలు, సంగీతం, నృత్యాలతో సంప్రదాయానికి పట్టం కడుతూ సాంస్కృతిక వైభవాన్ని ఆవిష్కరించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, విద్యుత్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని చెప్పారు. అనంతరం సర్కిల్ పరిధిలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన లైన్మెన్లను ఏడీలు ఏఈలు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. వీరిలో సూర్యలంక లైన్మెన్ వంగపాటి నాగరాజు, మరి కొంతమంది లైన్మెన్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఏడి పి.శ్రీనివాసరావు, పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్, రూరల్ ఏఈ కోటేశ్వరరావు, చెరుకుపల్లి ఏఈ పెరుగు శ్రీనివాసరావు, సర్కిల్ పరిధిలో ఏడీలు ఏఈలు లైన్మెన్లు వారి సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.